పత్రికాప్రకటన                                                కాకినాడ జనవరి 03, 2020.

రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ మద్య నిషేధం అమలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి మరియు ఎక్సైజ్ శాఖామాత్యులు ఆదేశించారని జిల్లాలో దీనిని అమలు చేయుటకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో దశల వారీ చేపట్టవల్సిన సంపూర్ణ మద్య నిషేధం అమలు చర్యలపై 15రోజుల కోకసారి సమీక్ష చేయటానికి కలక్టరు ఆదేశాలు ఇచ్చారని జాయింట్ కలక్టరు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టరు లక్ష్మీశ మాట్లాడుతూ దశల వారీ మద్య నిషేధనకు ప్రభుత్వం గతంలో వున్న షాపులు కంటే 20శాతం తగ్గించిందని, గతంలో 540వైన్స్ షాపులుండగ ప్రస్తుతం 432షాపులు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే ఉదయం 11-00గంటల నుండి రాత్రి 8గంటల వరకు మాత్రమే షాపులు నిర్వహించడం జరుగుతుందని జెసి తెలిపారు. దశల వారీగా సంపూర్ణ మద్య నిషేధం జరిగే దిశగా పోలీసు రెవిన్యూ ఎక్సైజ్, పారెస్టు, వైద్య ఆరోగ్యం, డిఆర్‌డిఏ అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నాటుసారా, బెల్టు షాపుల నిర్మూలనకు ప్రతి పక్షానికి ఒకసారి కలక్టరు ఆదేశాల మేరకు జాయింట్ కలక్టరు సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. మండల స్థాయిలో విఆర్ఓ లు నాటుసారా తయారీ, గంజాయి పండిస్తున్నట్లయితే ఆ వివరాల సమాచారం ఎక్సైజ్, పోలీసు శాఖకు అందజేయాలని వారు చేసే రైడ్స్ లో సహకరించాలని జెసి ఆదేశించారు. అలాగే డిఆర్‌డిఎ ద్వారా నిర్వహించే గ్రామ మహిళ సమైక్య సంఘాల సమావేశాలలో ఎక్సైజ్ శాఖ ఎస్ఐ, సిఐ పాల్గొనాలని నాటు సారా, బెల్టుషాపుల నిర్వహణపై సమీక్షించాలని సమాచారమంటే ఎక్సైజ్ వారికి ఆయా సంఘాల సభ్యులు తెలియజేయాలని, ఇచ్చే సమాచారం వారు వినియోగించుకోవాలన్నారు. గ్రామ వాలంటీర్లు, పంచాయితీ సెక్రటరీలకు నాటు సారా నిర్మూలనకు మరియు అటవీ ప్రాంతాల్లో ఇతర ప్రదేశాలలో నాటు సారా తయారీ చేసే బట్టీలు, గంజాయి సాగుపై సమాచారం ఇచ్చేలా జిల్లా పరిషత్ సిఇఓ తగు చర్యలు చేపట్టాలని జెసి సూచించారు. పోలీసు, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో దాడులు నిర్వహించుటకు, ముద్దాయిలు లిస్టు ఇరుశాఖలు పంపించుకోవాలన్నారు. అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖ నెలవారీ ఆరోగ్య అవగాహన క్యాంపులు నిర్వహిస్తూ లిక్కర్ సేవించడం వల్ల వచ్చే అనారోగ్య కారణాలు తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ఆశ వర్కరులు మద్యం సేవించి అనారోగ్యం బారిన పడిన రోగులకు మద్యం సేవించడం వల్ల వచ్చే అనర్థాలను కౌన్సిలింగ్ ఇవ్వాలని, వారితో వచ్చిన సహాయకులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా రాత్రి 7 నుండి 8-00గంటలకు వైన్ షాపులు వద్ద రద్దీ ఎక్కువగా ఉంటుందని ఆ సమయంలో పోలీసుల గస్తీ ఉండాలన్నారు. నాటు సారా తయారు చేయడానికి ఉపయోగించే నల్లబెల్లం విక్రయదారులు బెల్లం కొనుగోలు చేసే వారి వివరాలు ఎక్సైజ్ శాఖ సేకరించాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు మాట్లాడుతూ విఆర్ఓ గ్రామ రెవిన్యూ అసిస్టెంటు చెరకు తోటలు, సరగుడుతోటలు, అటవీ ప్రాంతాల్లో నాటు సారా తయారీ బట్టీలు , గంజాయి సాగు ఉంటే గుర్తించి ఆ సమాచారం ఎక్సైజ్ శాఖకు అందజేయాన్నారు. సంబంధిత సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు లైసెన్స్ ఇచ్చిన షాపులు పరిశీలించాలన్నారు. నాటుసారా తయారీ, విక్రయించడం జరిగితే వారికి జరిమానాలు విధించాలన్నారు.

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ బి.అరుణ్ రావు మాట్లాడుతూ కొత్తగా త్రాగే వారిని ఆపగలగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. నాటుసారా అమ్మేవారిపై జరిమానాలు విధించాలని 6(ఎ) ప్రకారం చర్యలు చేపట్లాలని తెలిపారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ రవాణా జరుగుచున్న నాటు సారా, లిక్కర్ నిషేధంపై నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్ట పరంగా చర్యలు చేపడతామన్నారు.

ఈ సమావేశంలో కాకినాడ డిప్యూటీ ఎస్.పి వి.భీమారావు, డిసిఆర్‌డి వైఆర్‌కె శ్రీనివాస్, డిఎఫ్ఓ జి.ప్రణేశ్వరరావు, జెడ్.పి ఎ.ఓ జి.వి.రాఘవేంద్ర, డిఆర్‌డిఏ డిపి.ఎమ్ బాబురావు, డిఎమ్ అండ్ హెచ్ఓ డా.బి.సత్యసుశీల, అడిషనల్ ఎస్.పి రాజమహేంద్రవరం మురళీకృష్ణ, ఎక్సైజ్ ఎసి ఎమ్.జయరాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.ఏసుదాసు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)